ప్రజల మాట ప్రగతి బాట

# ఖానాపూర్ నియోజకవర్గం



కడెం: లింగాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఉట్నూర్‌రూరల్ : హస్నాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఉట్నూర్‌రూరల్ : కూరగాయల వ్యాపారితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## జాన్సన్‌నాయక్‌ను గెలిపిద్దాం

- బీఆర్ఎస్ నాయకులు
- ఇంటింటా ముమ్మరంగా ప్రచారం
- బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని విజ్ఞప్తి

కడెం, నవంబర్ 9 : బీఆర్ఎస్ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించుకుందామని పార్టీ కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం లింగాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆకుల బాలవ్వ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన ఉంటున్న బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ కుమ్మరి రంజిత్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తనేని శివయ్య, మాజీ ఉప సర్పంచ్ మాదాసు నగేశ్, బీఆర్ఎస్ నాయ కులు ఆకుల లచ్చన్న, కసుల రాజేశ్వర్, కల్వ కుంట్ల నరేశ్, దుమ్మ సురేశ్, కమ్మల స్వామి, తరి రమేశ్, బొల్లెస్, బొంగు చిన్న వెంకన్న, గజ్జల హరీశ్, పంజాల రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలి

ఖానాపూర్ టౌన్, నవంబర్ 9 : రైతు రాజ్యం మళ్లీ రావాలంటే బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌర్రె గంగాధర్, సీనియార్ నాయకుడు జన్నారపు శంకర్ కోరారు. ఖానాపూర్‌లోని మూడో వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మోజార్టీతో జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు మేసు గంగేశ్వర్, మునుగూరి భూమన్న, ప్రణీత్, శ్రీహరి, జూకింది కల్యాణ్, మానల రాకేశ్, మద్దేల శంకర్, మగ్గిడి నారయణ, సంగర్తి ప్రవీణ్, రాజేంధర్, మోహన్, సురేశ్, బద్రి తదితరులున్నారు.

### ఉట్నూర్‌లో..

ఉట్నూర్ రూరల్, నవంబర్ 9 : ఎన్నిక సందర్భంగా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. గంగన్నపేట్‌లో సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉప సర్పంచ్ కోల సత్తన్న, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సెడ్మకి సీతారం, భక్తు రాజన్న, రాజమణి, రంజనాబాయి, భూమన్న, బలవంత్, ముంజం అనుదీప్, ఆశన్న, కేశవ్, గంగేశ్వర్, పోసక్క, దూట మహేందర్, సాజిత్ సిద్దికి, ఎండీ మక్బుల్, గంగరాజు, మల్లయ్య, సురేష్, యాదవ్, సోము, వసంత్ ఉన్నారు. హస్నాపూర్‌లో సర్పంచ్ ఉపేందర్, ఎంపీటీసీ శారద కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. అజయ్, వసంత్, ప్రకాశ్, జ్ఞానోబా, రామ్, సుభాష్, మాను, నాందేవ్ ఉన్నారు.



ఖానాపూర్ : మూడో వార్డులో..

### వినూత్నంగా ప్రచారం

ఉట్నూర్ రూరల్, నవంబర్ 9: బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను ఆకట్టుకునే విధంగా వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. పాడి రైతుకు కారు గుర్తు ఓటు వేయాలని నాయకులు విన్నవించారు. హస్నాపూర్‌లో కూరగాయల వ్యాపారితో మాట్లాడారు.



జాన్సన్ నాయక్‌ను సన్మానిస్తున్న ఆత్రం గంగాధర్

## ఆదివాసీల సంస్కృతి గొప్పది

ఉట్నూర్ రూరల్, నవంబర్ 9: ఆదివాసీల సంస్కృతి ఎంతో గొప్పదని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లక్కారం గ్రామంలో దండారి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద ఆత్రం సీతా గోంది గంగాధర్‌రావు జాన్సన్ నాయక్‌ను శాలువాతో సన్మానించారు. ఆదివాసీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, సీనియర్ నాయకులు సెడ్మకి సీతారాం, మర్సుకోల తిరుపతి, సిడాం సోనే రావు, దేవారి నాగోరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

పెంబి, నవంబర్ 9 : సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినా రేఖానాయక్ వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉట్నూర్ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో ఎమ్మెల్యే రేఖానాయక్ సీఎం కేసీఆర్‌ను ద్వేషిస్తూ మాట్లాడడం సరైంది కాదన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండల కన్వీనర్ భూక్యా గోవింద్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అండదండలతో ఎదిగిన ఎమ్మెల్యే రేఖానాయక్ అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ వెనక్కి పోవడమే తప్ప ఎలాంటి అభివృద్ధి జరగదన్నారు. గ్రామాల్లోకి వస్తే రేఖానాయక్‌ను తరుముతామని హెచ్చరించారు. వైస్ ఎంపీపీ గంగారెడ్డి, సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, మహేందర్, తానాజీ, రాజు, నాయకులు విలాస్, గాండ్ల శంకర్, రూప్ సింగ్, రమేశ్, రాజేందర్, శేఖర్, నర్సారెడ్డి, మహేందర్, గోదూరి సరోజ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

### సద్వినియోగం చేసుకోండి

సోన్, నవంబర్ 9 : తపాలాశాఖ సేవలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ జే దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం తపాలాశాఖ సేవలపై సోన్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. మేనేజర్ కల్యాణ్ ఆధ్వర్యంలో బాధిత కుటుం బాలకు చెక్కులను అందించారు. సిబ్బంది రవీందర్, మహేశ్, సాజన్ సింగ్, రమణ, ప్రసాద్, రాములు, సుశీల్, విజయ్, గణేశ్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న తపాలాశాఖ సిబ్బంది

## పోలింగ్ కేంద్రం పరిశీలించిన డీఎల్పీవో

ఖానాపూర్ రూరల్, నవంబర్ 9 : ఖానాపూర్ మండలం బీర్నంది, ఎర్వచింతల్, కోలాంగూడ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను డీఎల్పీవో రమేశ్ పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎంపీవో చంద్రశేఖర్, హెచ్ఎం సురేశ్, కార్యదర్శి, హనుమంతు, వివోఏ రవీందర్ పాల్గొన్నారు.




పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎల్పీవో రమేశ్

## 21 నుంచి ఆలయ వార్షికోత్సవం



వార్షికోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నాపూర్ టౌన్, నవంబర్ 9 : ఖానాపూర్ పట్టణంలోని మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 21 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.